# ట్యూబులైటు

బామ్మగారు తన పద్దెనిమిదేళ్ళ మనవరాలితో ఊళ్ళోకి దిగింది. ఆ ఊరికిదివరకొకసారి బామ్మగారు వచ్చారు కాని, ఇప్పుడు తనకి మాపు సరిగా ఆనదు. సూర్యకళ, సుందరయ్యల ఇల్లు వెదకడానికి ఎవర్నన్నా అడుగుదామనుకొంటూ కొద్ది దూరంలో నిల్చుని మాట్లాడుకొంటున్న రామారావు, సుబ్బారావులను మాసింది.

ఆ ఇద్దరిలో రామారావు అనే అతని దగ్గరికెళ్ళి "బాబూ కొడిమెళ్ళవారి ఇల్లెక్కడ వుందో తెలుసా. తెలిస్తే కాస్త వెప్తావూ?" అని బామ్మగారు అడిగింది.

బామ్మగారి మనవరాలిని మాసిన సుబ్బారావు మధ్యలోనే అందుకొని "బామ్మగారూ! ఈ కాలం కుర్రాళ్ళకేం తెలుసండి కొడిమెళ్ళ గిడిమెళ్ళ అంటే. నే మాపిస్తా పదండి. ఆ ఇల్లు పక్కవీథిలోనే" అంటూ రామారావుకి కన్నుగీటి, బామ్మగారితో "ఛ ఛ" ఆ అమ్మాయితో బయలుదేరాడు సుబ్బారావు.

ఇంటి వేటలో అలా ఓ గంట గడిచింది. ఆఖరికి ఇలా అయితే కాదని, వాళ్ళని తన ఇంటికి తీసుకెళ్ళి విశ్రాంతి తీసుకోమని, తను ఊరంతా తిరిగి ఇల్లు వెదకవచ్చని నిశ్చయించుకొన్నాడు సుబ్బారావు.



ఇంటికి వెళ్ళగానే మన సుబ్బారావు అమ్మగారిని మాసిన బామ్మగారు "సురూ బాగున్నావా తల్లీ? మేం గంట నుంచి ఇంటికోసం వెదుకుతున్నాం. పాపం ఈ అబ్బాయి ఎవరో కాని ఊరంతా మాతోబాటే ఇంటి కోసం తిరుగుతున్నాడు" అంది.

ఇప్పుడు మాడాలండి సుబ్బారావు మొహం.

అంతలో వాళ్ళమ్మ నవ్వాపుకొంటూ "వీడు నా కొడుకే. మీ మనవడు సుబ్బారావు" అంటూ మళ్ళా నవ్వసాగింది.

"ఏమే వనజా బాగున్నావా? అంతలోనే ఎంతదాని వయ్యావే" అంటూ తన మేనకోడలు వనజను పలకరిం చింది ఆవిడ.

వనజ ఇదంతా మాసి తన పలువరస మెరిసేలా కిసుక్కున నవ్వింది.

అప్పుడుగాని వెలగలేదు మన సుబ్బారావు బల్బు.

ఏమని?

తన పేరు కె. సుబ్బారావు అని. 'కె' అంటె కొడిమెళ్ళ అనీనూ.

— ఆర్. బాలమురళీకృష్ణ

"ఎల్లయ్యా, మీ చెట్లు కొట్టేస్తారంట. ఏసోబయ్య చెప్పాడు' అన్నాడు రంగన్న.

"ఏదో యింత ఆపుగా వుండేది. సెట్లమధ్య సల్లంగా వుండేది, వాటిని కొట్టేస్తే మనం ఎక్కడికెళ్లాలో? అంటూ దిగాలుపడ్డాడు ఎల్లయ్య.

"అక్కో, - యీ చెట్ల నీడన ఎట్లో ఒకట్ల వుంటిమి. చర్చోళ్ళు యీటిని కొట్టేసి కాంపౌండు కడ్తారంట - ఎక్కడికి పోదాం సెప్పు? ఎక్కడా మనకి తావరం లేదాయె; ఏమంటావు? అని అడిగింది బాయమ్మ

"ఏమో, నాకేం తోయటంలా" అంది మరియమ్మ.

సుమారు ఫర్లాంగు పొడవునా దట్టంగా పెరిగిన కంప చెట్ల పొదలు. అయిదారేళ్ళుగా వాటిని చర్చోళ్ళు కొట్టలేదు. బాగా ఎత్తుగా పెరిగాయి. వాటి మధ్య వున్న స్థలాన్ని చదును చేసుకొని అక్కడుండేవి కొన్ని కాపురాలు.

ఆ చెట్ల పొదల మధ్య చల్లగా హాయిగా వుండేవి ఆ కాపురాలు.

జానీ బాషా తీగ బుట్టలల్లుకునేవాడు. అతని నేస్తం వయసులో వుండేది. ఆమె బాషా అల్లిన బుట్టలకు రంగులేస్తూ వుండేది. రోజుకు అయిదారు తీగ బుట్టలు అల్లుకుని పొట్ట పోసుకునేవారు. రాత్రిళ్ళు చెట్ల చాటున చల్లగా నిద్ర పోయేవారు.

ఎరికలగాడు కూడా అక్కడే. వాడికి తోడు ఒక

# కూలిన నీడలు

కోతి పిల్ల. దాని కుప్పిగంతులే ఎరికలయ్యకు ఆధారం. మధ్యాహ్నం వాడు కునుకు తీస్తుంటే కోతి వాడి తల్లో పేన్లు తీసేది.

కాస్త ఎడంగా చెట్ల మధ్య ఒక గుడ్డ గుడారం. దాంట్లో ఒక కుటుంబం. ఇద్దరు పిల్లలతో భార్యా భర్తలు. రోశయ్య పగలంతా ఎక్కడో తిరిగి నాలుగు పైసలు ఎత్తుకుని సాయంత్రం బాగా తాగి వచ్చి పెళ్ళాన్ని, పిల్లల్ని బాదుతుండేవాడు.

ఆ చెట్ల పొదల కీవల రైల్వే స్టేషన్‌కు వెళ్ళే రహ దారి - ఆవల ఆవరణలో పెద్ద చర్చి.

చర్చి పెద్దలు చెట్లను కొట్టివేసి ఆ స్థలంలో కాంపౌండు గోడ కట్టించాలని నిర్ణయించి పని మొదలు పెట్టారు.

చెట్ల కావలనున్న చర్చిలో "దయామయుడైన ప్రభువా - దిక్కు లేనివారికి ఆశ్రయమిచ్చి కాపాడుము దేవా" అన్న ప్రార్థనా గీతం.

చెట్లు నేల కూలగా తమ తట్టలను, బుట్టలను యీటల పేరుస్తూ దేవుడా ఎక్కడికెళ్ళాలి అనే గుండెల్లోని ఆవేదనారోదన-

ఈ రొద. ఎవరికి వినిపిస్తుంది?

—జానమద్ది హనుమచ్ఛాస్త్రి

# కంప్లయింట్?

గర్ల్స్ హాస్టలులోని ఆడపిల్లలందరూ వార్డెన్ దగ్గరికెళ్ళారు.

వార్డెన్ "ఏమిటమ్మాయిలూ? అంతా ఏదో కంప్లయింట్ తెచ్చేస్తున్నట్టుంది?" అంది.

"అవును మేడం! సరిగ్గా కంప్లయింటే" అన్నారు కోరస్‌గా.

"ఏమిటది? త్వరగా చెప్పండి! నాకవతల చాలా పనులున్నాయి" అంది వార్డెన్.

"అదే మన హాస్టలు పిట్టగోడ వెనుకనున్న బోయ్స్ హాస్టల్‌లోని మగపిల్లలంతా ఎప్పుడు చూసినా "అండర్ వేర్స్"మాత్రం వేసుకుని బూతు పాటలు పాడుతూ గంతులేస్తుంటారు. వాళ్ళ గలాటా వల్ల మాకు చదవడం కుదరక నానా ఇబ్బందులు పడుతున్నాం" అన్నారు ఆడపిల్లలు.





"అలాగా! అయితే నాతోరండి. గట్టిగా బుద్ధి చెబుతాను" అని వాళ్ళతో హాస్టల్ వెనక్కి కదిలింది వార్డెన్.

ఆడపిల్లలంతా ఉత్సాహంగా ఆమెని అనుస రించారు.

వార్డెన్ పిట్టగోడ వద్ద నిల్చుని బోయ్స్ హాస్టలు వైపు చూసింది కాని ఏమీ కనిపించడం లేదు.

"నాకేమీ కనిపించడం లేదే?" అంది.

"అలా నిల్చుంటే ఎలా కనిపిస్తుంది మేడం? ఆ బల్లని కాస్త ఆ పిట్టగోడవైపుకి జరిపి, దాని పైన రెండు ఇటుకలు పేర్చి చూస్తే చాలా బాగా కనబడుతుంది" అంది వాళ్ళల్లో ఓ సరోజ.

హుష్!

— ఎ.ఎస్. రమేష్